క్లుప్తంగా

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



పేరుపాలెం సౌత్ మొల్లపర్రులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మొగల్తూరు : రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజును, పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు ఓటర్లను కోరారు. శుక్రవారం పేరుపాలెం సౌత్ పంచాయతీలోని మొల్లపర్రులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ మనకందరకీ మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలంటే మన ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు శంకరుపు శ్రీనివాసరావు, పోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవాలు

మొగల్తూరు: మొగల్తూరు దయాల్‌దాస్ పేటలో వేంచేసియున్న శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక కల్యాణోత్సవాలను ఈ నెల 6వ తేదీ వరుకు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయ పండితులు కురెళ్ళ రామచంద్రుడు, గంగ పవన్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్షిక కల్యాణోత్సవం, విశేష ఆరాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. 4న సదస్యము, 5న గ్రామోత్సవం, 6న పుష్పయాగం, అన్నసమారాధన నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

నేడు మూడు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు శనివారం ఉదయం 6.30 గంటల నుంచి నరసాపురం మండలం యర్రంశెట్టిపాలెంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రసాదరాజు గెలుపు కోరుతూ ఆయన కుమారుడు శ్రీకృష్ణంరాజు శనివారం ఉదయం 6.30 గంటల నుంచి మొగల్తూరు మండలంలోని కెపిపాలెంనార్త్ గ్రామంలో ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రసాదరాజు సతీమణి శారదావాణి శనివారం ఉదయం 6.30గంటల నుండీ పట్టణంలోని 8వ వార్డు నుంచి ప్రచారం నిర్వహించనున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం సబ్ స్టేషన్ పరిధిలో కొత్త విద్యుత్ సరఫరా లైన్లు వేసే పనుల నిమిత్తం రుస్తుంబాద, బల్లకట్టు, గాంధీబొమ్మ, కృష్ణబాబు కాలనీ, కొత్త కాలువ ఏరియాల్లో ఉదయం 7 గంటల నుండీ మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



నరసాపురంలో అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



నరసాపురంలో సీఎం ఫ్లెక్సీతో యువకుల ఉత్సాహం

నరసాపురం... జనకెరటం

- 'జగన్ కోసం సిద్ధం' సభ గ్రాండ్ సక్సెస్
- ఎర్రటి ఎండలో జననేతకు మద్దతుగా వచ్చిన ప్రజలు
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్

నరసాపురం: నరసాపురం చుట్టుపక్కల **తీరప్రాంత** గ్రామాల రహదారులన్నీ జనంతో **కిక్కిరిశాయి. ఏ** దారి చూసినా వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, **అభి**మానులు పార్టీ జెండాలతో నరసాపురం **పట్టణం** వైపు అడుగులు వేశారు. దారి పొడవునా **జై జగన్ నినా**దాలతో హోరెత్తించారు. శుక్రవారం **నరసాపురం** పట్టణం స్టీమర్ రోడ్డులో ముఖ్యమంత్రి **వైఎస్ జగన్** మోహన్‌రెడ్డి నిర్వహించిన 'జగన్ కోసం సిద్ధం' ఎన్నికల సభ నేపథ్యంలో పట్టణంలో **పండుగ వాతావ**రణం నెలకొంది. ఉదయం 10.30 **గంటలకు సభ** జరగాల్సి ఉండగా సీఎం జగన్ రాక **ఆస్త ఆలస్యమైం**ది. అయితే పట్టణంలో ఉదయం 7 **గంటలు నుంచే** వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు కోలాహలం కనిపించింది. గ్రామాల నుంచి స్వచ్ఛందంగా మహిళలు, యువకులు, వృద్ధులు తరలివచ్చి సభలో పాల్గొని, తమ అభిమాననేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడి ప్రసంగాన్ని విన్నారు. ఓ వైపు సూరీడు సుర్రుమంటున్నా... మండుటెండను సైతం లెక్కచేయక జనం సభయ్యే వరకూ ఉత్సాహంగా ఉండడం విశేషం.

గ్రామాల నుంచి కదిలిన అభిమానం..

పట్టణంతో పాటుగా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు. పార్టీలకు అతీతంగా హాజరై ముఖ్యమంత్రి సభను విజయవంతం చేశారు. ముఖ్యంగా నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని తీరగ్రామాలు తూర్పుతాళ్లు, వేములదీవి, ధర్బరేవు, పేరుపాలెం, శేరేపాలెం తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు. సభలో సీఎం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసారాజును పరిచయం చేస్తూ మంచి మనిషి, నా మిత్రుడు అంటూ సంభోదించగానే సభకు హాజరైన జనం హర్షాతిరేఖాలతో చప్పట్లు, కేరింతలు కొట్టారు. ముదునూరిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం స్వయంగా భరోసా ఇచ్చారు. మొత్తంగా సీఎం సభ సూపర్ సక్సెస్ కావడం వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, అగ్నికుల క్షత్రి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి, పప్పుల రామారావు, అందే భుజంగరావు, బుడితి సుమన్, ద్వారా హేమకుమార్, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, కౌన్సిలర్లు వైకేఎస్, బర్రి జయరాజు, మల్లాడి బుజ్జి, సఖినేటిపల్లి సురేష్, కావలి నాని, వంగా శ్రీకాంత్ కన్నా, బొంతు రాజశేఖర్, జిల్లెళ్ల దిలీప్, ద్వారా ప్రసాద్, సోమరాజు భరత్, గోరు సత్తిబాబు, కావలి నాగరాజు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళి, యూత్ అధ్యక్షుడు ఆబోతు అర్జున్, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్, కాకిలేటి ఆనంద్, వంగలపూడి జక్కరయ్య, నరసాపురం మండల నాయకులు కడలి రాంబాబు, దేశింశెట్టి సురేష్, బెల్లపు సత్తిబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, యాదంరెడ్డి సూరిబాబు, పోలిశెట్టి గోపీనాథ్, అందే కవికుమార్. గమిడి మధుబాబు, పాలపర్తి రామకృష్ణ, ముదునూరి మాత్రాజు, అడబాల అయ్యప్పనాయుడు, దొంగ మోహన్‌రావు, వంగలపూడి ఏషయా, చినిమిల్లి చందు, చల్లా సత్యనారాయణ, కాకిలేటి ఆనంద్, పెదపాటి శ్రీను, మొగల్తూరు మండల అధ్యక్షుడు కర్రి ఏసుబాబు, కుక్కల కృష్ణమోహన్, గుబ్బల నారాయణమూర్తి, పడవల సత్యనారాయణ, కారుమంచి జీవరత్నం, కోడెళ్ల వెంకటరావు, పోతుల రమేష్, మోటుపల్లి రామ్‌బాస్కరరావు, దొంగ నాగముని, అల్లూరి రంగరాజు, తెన్నేటి గిరి తదితరులు పాల్గొన్నారు.



నరసాపురంలో బస్సులో నుంచి మహిళలకు నమస్కరిస్తున్న సీఎం జగన్



జగన్ బాబూ.. నీకే మా ఓటు: సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో మహిళలు

సిద్ధం సభకు భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

మొగల్తూరు: నరసాపురంలో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. పలు గ్రామల నుంచి కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళపై ఎండను సైతం లెక్కచేకుండా వెళ్లారు. మొగల్తూరులోని పార్టీ కార్యాలయం వద్దకు ఉదయం ఎనిమిది గంటలకే పలు ప్రాంతాల నుంచి యువకులు, నాయకులు తరలివచ్చారు. గుబ్బల నారాయణ మూర్తి, కుక్కల కృష్ణమోహన్, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, దూసనపూడి దొరబాబు, పదవల సత్యనారాయణ, బొక్కా నాగరాజు పార్టీ జెండా ఊపి మోటార్ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు.



మొగల్తూరు నుంచి జగన్ కోసం సిద్ధం సభకు వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సీఎంను హెలీప్యాడ్ వద్ద కలిసిన నాయకులు



సీఎం జగన్‌తో మున్సిపల్‌చైర్‌పర్సన్ వెంకటరమణ, ఎంపీ అభ్యర్థి ఉమాబాల, చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం: సీఎం జగన్‌ను నరసాపురంలో హెలీప్యాడ్ వద్ద మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, పార్టీ ఉభయగోదావరి జిల్లాల కో–ఆర్డినేటర్ ఎంపీ మిథున్‌రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, ఎమ్మెల్సీ మేకా కవురు శ్రీనివాస్, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వాసిరాజు, గుణ్ణం నాగబాబు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, గౌడ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, విద్యాశాఖ డైరెక్టర్ కె.వేణు మాధవరెడ్డి, పార్టీ నాయకులు గాదిరాజు సుబ్బరాజు, పెనుమంత్ర రంగమ్మ, జెడ్పీటీసీలు గుంటూరు పెద్దిరాజు, నడపన గోవింద రాజుల నాయుడు, ఆచంట నేత వైట్ల కిషోర్, డీటీడీసీ బాబు కలిశారు. స్టేజీ వద్ద ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్ తలశిల రఘురామ్ పర్యవేక్షించారు.



నరసాపురంలో హెలిప్యాడ్ వద్ద సీఎంతో కరచాలనం చేస్తున్న మంత్రి కారుమూరి



హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌తో ఎమ్మెల్సీ కవురు



సీఎం జగన్‌తో మాట్లాడుతున్న నాగబాబు



సీఎం జగన్‌తో మాట్లాడుతున్న ఆనందప్రకాష్



గుబ్బల తమ్మయ్య యోగక్షేమాలు తెలుసుకుంటున్న సీఎం జగన్







సీఎం జగన్‌తో మేకా శేషుబాబు, ముదునూరి కృష్ణంరాజు, గుంటూరి పెద్దిరాజు

మండుటెండలో పింఛన్ పాట్లు



మొగల్తూరు ఎస్‌బీఐ మినీ బ్యాంకు వద్ద పింఛన్ సొమ్ము కోసం పడిగాపులు పడుతున్న దృశ్యం

నరసాపురం రూరల్: వలంటీర్ల వ్యవస్థ ద్వారా సజావుగా జరుగుతున్న పింఛన్ల పంపిణీని అడ్డుకున్న టీడీపీ, జనసేన కూటమిపై పింఛన్‌దారులు దుమ్మెత్తి పోస్తున్నారు. వలంటీర్ల వ్యవస్థతో వైసీపీ ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేని ఆ పార్టీలు మొదటి నుంచి ఆ వ్యవస్థపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే గత నెలలో వలంటీర్లను పక్కన పెట్టాని ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఈ దుష్టచతుష్టయం తాజాగా పింఛన్ల పంపిణీ బ్యాంకు ఖాతాల్లో వేయాలని ఈసీకి ఫిర్యాదు చేయడంతో ఈ నెల పింఛన్లు అధికారులు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు అయితే వాటిని తీసుకునేందుకు అవ్వతాతలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. పింఛన్ సొమ్ముల కోసం బ్యాంకులకు వెళ్లిన వారిలో సగానికిపైగా పింఛన్‌దారులకు ఖాతా మనుగడలో లేదని డబ్బుని తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు. దీంతో అవ్వాతాతలు కాళ్ళీడ్చుకుంటూ మండుటెండల్లో బ్యాంకుల నుంచి వెనుదిరుగుతున్నారు.



మొగల్తూరు ఎస్‌బీఐ బ్యాంకులో పింఛన్ సొమ్ము కోసం పోటెత్తిన అవ్వతాతలు



పింఛన్‌కోసం మండుటెండలో బ్యాంకుకు వస్తున్న వృద్ధురాలు

క్లుప్తంగా

ఓట్ ఎట్ హోం ప్రారంభం



బొంతువారిపాలెంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగురాలు సోమాలమ్మ

పెనుగొండ: ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఓట్ ఎట్ హోంను ప్రారంభించి, ఓటింగ్ జరిపినట్లు ఆచంట నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్న లక్ష్యంతో హోం ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గంలో 86 మంది హోం ఓటింగ్‌కు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ఆయా మండలాల ఎంపీడీఓఆధ్వర్యంలో ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో తొలి ఓటును ఆచంట మండలం బొంతువారి పాలెంకు చెందిన దివ్యాంగురాలు బొంతు సోమాలమ్మ వేసిందన్నారు. 85 ఏళ్ల పైబడిన వరు 39 మంది, 40 శాతం పైబడిన వైకల్యం ఉన్న దివ్యాంగ ఓటర్లు 47 మంది ఉన్నారన్నారు. వీరిలో ఓటు హక్కు వినియోగించుకోని వారికి మరో అవకాశంగా ఈ నెల 5న నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ రెండు అవకాశాలు వినియోగించుకోని వారు 13న జరిగే పోలింగ్‌లో ఓటు వేసే అర్హత ఉండదన్నారు. ఓటింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, గోప్యతతో నిర్వహించామన్నారు. లోక్ సభకు ఒకటి, అసెంబ్లీకి ఒకటి చొప్పున ఓట్లను బ్యాలెట్ పేపర్‌లో వేయాలని, వీటిని సీల్ వేసి బ్యాలెట్ బాక్స్‌లో భద్రపరిచామన్నారు. కౌంటింగ్ రోజున అన్ని ఓట్లతో కలిపి లెక్కిస్తారని స్పష్టం చేశారు.

ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు



మాట్లాడుతున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)పై అసత్య ఆరోపణలో కథనం ప్రచురించడం నీచ రాజకీయాలకు నిదర్శనమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ మండిపడ్డారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మలకు ఓటమి భయం పట్టుకుందని, దీంతో ఫేక్ ఆడియోలతో ఓ పచ్చ పత్రికలో గుడాల గోపిపై దిగజారుడు రాతలు రాయడం దారుణమన్నారు. ఎమ్మెల్యే నిమ్మల గతంలో వడ్డీ వ్యాపారం చేసినప్పుడు అనేక దారుణాలు జరిగాయని, వాటిని ఆడియోలు మాట్లాడిస్తే మీ పత్రికలో ప్రచురిస్తారా? అని తాతాజీ నిలదీశారు. సమావేశంలో పార్టీ కన్వీనర్లు చందక సత్తిబాబు, పాత్తూరి బుచ్చిరాజు, విప్పర్తి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణాలు ఆదర్శవంతం

- పంచాయతీలకు సమకూరిన స్థిరాస్తి
- సమస్యలకు గ్రామస్థాయిలోనే పరిష్కారం
- పెనుమంత్ర మండలంలో 16 సచివాలయాల నిర్మాణం

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెలు ప్రగతిని సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని నాడు గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపన, అంబేడ్కర్ ఆశయ సాధన లక్ష్యం దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు అవసరమైన అధికారులను గ్రామస్థాయిలో నియమించి వలంటీర్‌ల ద్వారా గ్రామాలలో ప్రజల ఇంటివద్ద సమస్యల పరిష్కారానికి యంత్రాంగాన్ని రూపొందించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి చాలీచాలని ఇరుకు గదులలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వ్యవస్థలో మార్పులు చేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఐదేళ్లకాలంలో రాష్ట్రంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన గ్రామసచివాలయ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నాంది పలికింది. పెనుమంత్ర మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిని 19 సచివాలయాలుగా విభజించి ఇప్పటి వరకు రూ. 5.50 కోట్లతో 16 గ్రామ సచివాలయాలకు నూతన భవనాలను నిర్మించారు. అందులో చిన్న గ్రామాలైన గరువును నత్తారామేశ్వరంలో కొయ్యేటిపాడును సత్యవరం సచివాలయంలో విలీనం చేశారు. పెద్ద గ్రామాలైన పెనుమంత్ర, మార్టేరు, పాలమూరులో రెండేసి గ్రామ సచివాయాలుగా విభజించారు. ఇప్పటి వరకు పెనుమంత్ర -2, పాలమూరు -2, సచివాలయ భవనాలు ప్రతిపాదనలో ఉండగా మార్టేరు-1,2, వెలగలేరు, సత్యవరం, ఆలమూరు, ఓడూరు, భట్లమగుటూరు, పాలమూరు -1, పెనుమంత్ర -1, మాముడూరు, జుత్తిగ, మల్లిపూడి, ఎస్ ఇల్లిందలపర్రు గ్రామాల్లో నూతన భవనాలను నిర్మించి ప్రారంభోత్సవాలు చేయగా, నెగ్గిపూడి, వెలగలవారిపాలెం, నత్తారామేశ్వరం గ్రామాలలో దాదాపు భవన నిర్మాణాలు పూర్తిచేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. – పెనుమంత్ర



వెలగలవారిపాలెంలో నిర్మించిన గ్రామసచివాలయ భవనం



సత్యవరంలోనిర్మించిన సచివాలయ భవనం



మల్లిపూడిలో నిర్మించిన సచివాలయ భవనం



మార్టేరులో నిర్మించిన సచివాలయ భవనం

జననేతతో నాయకులు













నరసాపురంలో శుక్రవారం నిర్వహించిన జగన్ కోసం సిద్ధం బహిరంగ సభలో ప్రముఖ నాయకులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని హెలీప్యాడ్ వద్ద కలిశారు. సీఎం జగన్‌తో హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, టీటీడీ బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, గుణ్ణం నాగబాబు, ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజు

అగ్నికుల క్షత్రియుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: అగ్నికుల క్షత్రియులు, మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీనిచ్చారు. కట్టుపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో గోపి మాట్లాడారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మత్స్యకార సొసైటీలకు ఇసుక ర్యాంపులు కేటాయించే విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. అగ్నికుల క్షత్రియులు ఎక్కువగా గోదావరి తీర గ్రామాల్లోనే ఉన్నారని, ఆ గ్రామాలలో కమ్యూనిటీ భవనాలు, తుఫాన్ షెల్టర్స్, డ్రయిన్స్, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యలపై గోపి స్పందిస్తూ నేను కూడా మీ అందరిలా సామాన్య మధ్యతరగతికి చెందిన వాడినే అన్నారు. మీ సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉందని, మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, గెలిచిన తరువాత ఎమ్మెల్యేలా కాకుండా మీ కుటుంబ సభ్యుడిలా అన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో తీరుస్తానని హామీనిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఉచ్చుల స్టాలిన్, గుబ్బల వేణు, చిట్టూరి ఏడుకొండలు, పొన్నమండ నాగరాజు, మల్లాడి ఏడుకొండలు, కొల్లు మాధవరావు, పొన్నమండ ముత్యాలరావు, కొల్లాటి పెద్దిరాజు, జగతాడి గంగరాజు, కొప్పాడి కోటేశ్వరరావు, ఓలేటి రామదాసు, కొప్పాడి శ్రీనుబాబు, మేడా భైరవమూర్తి, విశ్వనాథపల్లి రాంప్రసాద్, పొన్నమండ వీర వెంకట సత్యనారాయణ, లంకే సూర్యచంద్ర, కొల్లు నరసింహారావు, తిరుమాని శ్రీనివాస్, పొన్నమండ ఏడుకొండలు, చింతా వాసు పాల్గొన్నారు.

ఇలపకుర్రులో వలంటీర్ల రాజీనామా



ఇలపకుర్రులో గ్రామ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

యలమంచిలి: ఇలపకుర్రు వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి తోలేటి పార్వతికి అందజేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి తమపై ఆంక్షలు విధించడంతో స్వేచ్ఛగా తిరగలేక ఈ రాజీనామాలు చేస్తున్నట్లు రాజీనామా పత్రాల్లో పేర్కొన్నారు. రాజీనామా చేసిన వారిలో వాస్కూరి లక్ష్మీదుర్గ, కుంచే అనూష, వాస్కూరి ఉషారాణి, బొక్కా నాగలక్ష్మి, రేవు రేణుక, కాంద్రేకుల దుర్గమ్మ, కాంద్రేకుల మహేశ్వరి, సిర్రా అనూష, కేతా రాంబాబు, దండు దుర్గాప్రసాద్, సిర్రా రవితేజ తదితరులు ఉన్నారు.

పింఛన్.. టెన్షన్



సిద్ధాంతం బ్యాంకులో పింఛన్ కోసం కిక్కిరిసిన లబ్ధిదారులు



పెనుమంత్ర యూనియన్ బ్యాంక్‌లో పింఛన్ లబ్ధిదారుల రద్దీ

- బ్యాంకులకు లబ్ధిదారుల రద్దీ
- మండుటెండలో పింఛన్ సొమ్ము కోసం పాట్లు

పెనుగొండ/పెనుమంత్ర: ఎండకు పండుటాకులు అల్లాడుతున్నాయి. వలంటీర్లపై అక్కసుతో ప్రతిపక్షాల ప్రోద్బలంతో కొందరు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడంతో వలంటీర్లు పింఛన్ల పంపిణీకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నెల పింఛన్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో అవ్వాతాతలు బ్యాంకులు, పోస్టాఫీసుల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. గురు, శుక్రవారాల్లో బ్యాంకుల వద్దకు వెళ్లి అవ్వాతాతాలు పింఛన్లు జమ అయ్యాయో లేదో చూసుకోవడానికే గంటలు తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. జమ కాలేదంటే కొందరు పోస్టాఫీసుకు వెళ్లి ఖాతా చూసుకుంటున్నారు. గురువారం శుక్రవారాల్లో 40 డిగ్రీలకు పైగా ఎండతాకిడితో పాటు వడగాల్పులు ఎక్కువగా ఉండడంతో అల్లాడుతున్నారు. ఎక్కడ నీడ దొరికితే అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకొని మరలా బయలుదేరుతున్నారు. పెనుమంత్ర డలంలో శివారు గ్రామాలైన ఎస్.ఇల్లిందలపర్రు, మాముడూరు, వెలగల వారి పాలెం, నెలమూరు, ఓడూరు, కొయ్యేటి పాడు, సత్యవరం గ్రామాల్లో బ్యాంకు సదుపాయం లేకపోవడంతో ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు ఎండల్లో మార్టేరు, పెనుమంత్ర, ఆలమూరు, పాలమూరు వంటి ప్రాంతాలకు అవస్థలు పడుతూ వస్తున్నారు. శుక్రవారం ఎండతాకిడి తట్టుకోలేక ఆచంట మండలం వల్లూరుకు చెందిన ఇంజేటీ తాయారు మృతి చెందింది. మృతి వార్త దావానంలా వ్యాప్తి చెందడంతో అవ్వాతాతలు అవాక్కవుతున్నారు. చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్నారు. అవ్వాతాతల ఉసురు తగులుతుందంటూ విమర్శిస్తున్నారు.

ఆటోలో వచ్చాం



బ్యాంకుకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో రెండు కిలోమీటర్లు భార్యతో ఆటోలో కలసి వచ్చి తీసుకుంటున్నాను. నాలుగేళ్ల పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేకువ జామునే పింఛన్ తీసుకునే వాళ్లం. వలంటీర్లు ఇంటికి తీసుకువచ్చి పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు పుణ్యమా అంటూ ఎండలో మాడాల్సి వచ్చింది.

– తాళాబత్తుల విశ్వనాథం

మళ్లీ వలంటీరు ఎప్పుడు వస్తాడో..?



మళ్లీ వలంటీరు వస్తేనే ఇబ్బందులు తొలగుతాయి. చంద్రబాబు ఫిర్యాదులోనే వలంటీర్లు నిలిచిపోయారంటున్నారు. సీఎం జగన్ అధికారంలోకి వస్తే కష్టాలు తప్పుతాయి. రెండు రోజులుగా పోస్టాఫీసు, బ్యాంకు చుట్టూ ఎండలో ప్రదిక్షణలు చేస్తున్నాం.

– గుడాల పద్మావతి

దేవాదాయ ధర్మాదాయ శాఖ

భూములు కౌలు హక్కునకు టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం డివిజన్ [illegible] 2024–25 సం।ము నుండి 2026–27 సం।ము వరకు [illegible] రూ.1500/- [illegible]

క్ర. సం.	దేవస్థానం పేరు	భూమి ఉన్న గ్రామము	స.నెం.	విస్తీర్ణం ఎ.సెం.	[illegible]	వేలం జరుగు తేదీ	వేలం జరుగు ప్రదేశం
1	[illegible]	[illegible]	[illegible]	16.43	5	[illegible]	[illegible]
2	[illegible]	[illegible]	[illegible]	[illegible]	4	[illegible]	[illegible]
3	[illegible]	[illegible]	[illegible]	[illegible]	5	[illegible]	[illegible]
4	[illegible]	[illegible]	[illegible]	7-14, 6-20	7	[illegible]	[illegible]
5	[illegible]	[illegible]	[illegible]	19-21	5	[illegible]	[illegible]
6	[illegible]	[illegible]	[illegible]	[illegible]	4	[illegible]	[illegible]

గమనిక: [illegible]

సం/- వై.సూర్యనారాయణ
కార్యనిర్వహణాధికారి

తేది.02.05.2024

ఊరూవాడా ప్రచార జోరు



యలమంచిలి: మేడపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న గుడాల గోపి భార్య మంగతాయారు



పెనుమంత్ర: నెలమూరు ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెనుగొండ: పెనుమంచిలిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) భార్య మంగతాయారు కోరారు. మండలంలోని మేడపాడు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మంచిని వివరించారు. మళ్లీ ప్రభుత్వ పథకాలన్నీ ఎటువంటి సిఫారసులకు, అవినీతికి ఆస్కారం లేకుండా వలంటీర్ల ద్వారా మీ ఇంటికి రావాలంటే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యేగా నిలబడిన తన భర్త గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)కు ఎమ్మెల్యే ఓటు నరసాపురం ఎంపీగా నిలబడిన గూడూరి ఉమాబాలకు ఎంపీ ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రాల వెంకట్రావు, సర్పంచ్ గంటా శాంతకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, వర్ధనపు వెంకటేశ్వరరావు, కుక్కల ఆంజనేయులు, కుక్కల సూరయ్య, కుక్కల సూరిబాబు, ఉండ్రాజవరపు ఆంజనేయులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలకు మోసపోవద్దు

పెనుమంత్ర: చంద్రబాబు మాయ మాటలు నమ్మి ప్రజలు ఎవరూ మోసపోవద్దని, జగనన్న మళ్లీ అధికారంలోకి వస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్నీ యాథావిధిగా సాగిస్తారని రెండు ఓట్లూ వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకే వేసి పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులను గెలిపించాలని కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పెనుమంత్ర మండలంలో ఓడూరు, నెలమూరు గ్రామాల్లో ఆయా గ్రామ అధ్యక్షులు చిలుకూరి హరి వెంకట ప్రసాద్ వర్మ, కుచ్చెర్ల పాటి వెంకట్రామరాజు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌ను మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బుర్రా రవికుమార్, కుచ్చెర్ల పాటి మంగతాయారు వెంకట పతిరాజు, ఉంప సర్పంచ్ కోయే మోహనరావు, ఎంపీటీసీలు నాగరాజు లక్ష్మి, వెంకట్రామరాజు, మాజీ సర్పంచ్ సాకా వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నేలపూడి రాజేశ్వరరావు, పార్టీ నాయకులు కేతా పకీరు, బద్దా చిన్నయ్య, మల్లిపూడి సూరిబాబు, బైరే సుమన్, బాలం గోపాలకృష్ణ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: ఆచంట నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ దూసుకుపోతుంది. సీఎం జగన్ ఇటీవల నిర్వహించిన మ్యానిఫెస్టోను వాడవాడలా ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం పెనుగొండ, ఆచంట మండలాల్లోని అన్ని గ్రామాల్లో పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు ఇంటింటికీ వెళ్లి 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏవిధంగా మోసం చేసాడో వివరిస్తూ, 2019 ఎన్నికల్లో సీఎం జగన్ ఇచ్చిన నవరత్నాలు హామీలను 99 శాతం అమలు చేశారంటూ వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు అర్బన్: అడవిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నరసాపురం సబ్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బళ్ల సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లయన్స్‌నగర్, పెదగరువు, వరిధనం, పెదమామిడిపల్లి, దిగమర్రు, కొత్తపేట, గుబాలగుంట, పెంకుళ్లపాడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.